# చిత్రభానులో జనులకు చిత్రహింసలు!

ఉగాది పంచాంగం
స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఏ.,

వేదాంగాలైన ఆరు శాస్త్రాలలో ఐదవది జ్యోతిష్య శాస్త్రం. కావున దీనిని పంచమాంగం అని పంచాగమని అన్నారు. కొందరు తిథి వారనక్షత్ర యోగకరణాలని ఐదింటి సమన్వయ రూపం కాబట్టి పంచాంగం అన్నారు.

అట్టి జ్యోతిష్య శాస్త్రంలో జాతక, ముహూర్త, సిద్ధాంత భాగాలని మూడు విధాలుగా ప్రచారంలో వున్నవి. ఈ మూడు విభాగాలు మానవుడ్ని సన్మార్గంలో నడుపుతు, మనిషి మనిషిగా బతకడానికి దైనందిన యాత్రలో సర్వ విధాల సహాయపడుతున్నాయి. ఈ భాగాలన్ని కాలానికి సంబంధించినవిగా చెప్పుకోవాలి . వత్సరం, ఆయనం, ఋతువు, మాసం, పక్షం, దినమని ఆరు విధాలుగా విభజించి శ్రేయః ప్రాప్తికి ధర్మాచరణకు మార్గం చూపారు. 'యుగంభవనేత్ వత్సర పంచకేన యుగానితు ద్వాదశ వర్ష షష్ట్యాం' అనే ప్రమాణం చేత ప్రభవ మొదలు ప్రతి ఐదు సంవత్సరాలు ఒక యుగం చొప్పున, మొత్తం అరవై తెలుగు సంవత్సరాలు 12 యుగాలుగా విభజింపబడ్డాయి . యుగం అంటే సంవత్సరం. 'సంవత్సర, పరివత్సర, ఇదావత్సర, ఇదువత్సర, ఇద్వత్సరో అను ప్రతి ఐదు సంవత్సరాలకు పేర్లు. అందులో ఈ చిత్రభాను, నాలుగవ ఆవృత్తిలో మొదటి సంవత్సరమైంది. మనదేశంలో నిత్య వ్యవహారాలకుగాను, బ్రహ్మ, దివ్య, పిత్ర, ప్రజాపత్య, గౌరవ, సౌర, సావన, చాంద్ర, ఆర్ష అను తొమ్మిది నామాలు మానవుని ఆచరణలో ఉన్నాయి. మనది చాంద్ర మానం, తిరుపతికి దక్షిణ సౌరమానం, ఉత్తర భారతదేశంలో గౌరవమానం, చాంద్రమాననునుసరించి, సౌరమానాన్ని అనుసరించి చిత్రభాను అవుతుంది. గురుమానం నందు మన్మద సంవత్సరం అంటారు.

## నవనాయకుల ఫలితాలు

నూతన సంవత్సర ప్రారంభవారం

## పాలకుల పాపాలు ప్రకృతి వైపరీత్యాలు

వారాధిపతి రాజుగా, కొన్ని సూర్య సంక్రమణ వారాధిపతులు, ఇతర శాఖాధిపతులుగా నవనాయకులను పంచాగకర్తలు నిర్ణయించారు. నవ నాయకులలో ముగ్గురు శుభులు తొమ్మిది మంది పాపులు, రాజు, సేనాధిపతి, మేగాధిపతి, శని, మంత్రి రవి సశ్య, అర్ఘాధిపతులు బుధులు, ధాన్యాధిపతి చంద్రుడు, రసాధిపతి శుక్రుడు నీరసాధిపతి కుజుడు. ఈ నవనాయకుల ఆధిపత్యం కారణంగా ప్రజాపాలన బాధకరంగా సాగుతుంది. సామూహిక ప్రజానాశనం కలుగుతుంది. వర్షస్థితి తృప్తికరంగా వున్నా, జలప్రళయాలు ఎక్కువగా వుంటాయి. విచిత్ర రోగాలు ఈతి బాధలు ఎక్కువగా ఉంటాయి. వస్తువుల ధరలు పెరుగుతాయి. ఎర్రటి పంటలు బాగా పండుతాయి.

## వర్షలగ్నాలు, జగలగ్నాలు

చైత్ర శుద్ధ పాడ్యమి ప్రారంభ సమయ గ్రహస్థితి వర్ష లగ్నం. సూర్యునికి మేషరాశి సంక్రమణ సమయ గ్రహస్థితి జగలగ్నం ఈ రెండూ లగ్న కుండలాలను పరిశీలించినప్పుడు జాతీయ అంతర్జాతీయ స్థితిగతులు స్థూలంగా చెప్పవచ్చు.

వర్షలగ్నంలో లగ్నాధిపతి గురువు సప్తమ కేంద్రమందునూ, బుధ, శుక్రులు పంచమాన ఉన్నందున రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఉనికికి ప్రమాదం లేదు. కానీ ఉత్తమ పరిపాలన ఉండదు. దేశ, రాష్ట్ర ఆర్థికస్థితి (రవిచంద్రులు చతుర్థ మందుండుట వల్ల దయనీయంగా ఉంటుంది) ఆర్థిక మోసాలు పెరుగుతాయి. శని, కుజులకు షష్ఠ స్థితి వల్ల ప్రభుత్వాలు అప్పులను పెంచిపోషిస్తాయి. దశమాధిపతి పంచమస్థితి వల్ల యుద్ధ వాతావరణమే తప్ప యుద్ధం ఉండదు. షష్ఠ లాభ దశమాధిపతులు పంచమ కోణంలో వుండడం వల్ల వ్యాపారాలు, పెట్టుబడులు, షేర్లు, రవాణా వసతులు దెబ్బతింటాయి. వాహనాల ప్రమాదాలు ఎక్కువవుతాయి. జగలగ్నమందు మేష లగ్నమై, లగ్నాన రవి, చంద్ర, బుధ, శుక్రులుండి ద్వితీయ స్థానం దోషమైంది. దీని వల్ల ఆర్థిక కుంభకోణాలు స్మగ్లింగులు ప్రపంచమంతట ఎక్కువవుతాయి. పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలలో యుద్ధ సూచనలున్నాయి. రాజకీయ హత్యలు పెరుగుతాయి. రవిచంద్రులు లగ్నమందుండుట వల్ల దేశ శుభిక్షతకు లోపం లేదు. కుజరాహువుల వల్ల స్మగ్లింగులు పెరుగుతాయి. రవి లగ్నమందుండుట వల్ల సంవత్సరాంతమందు షేర్ల మూలక లాభాలుంటాయి. వైశాఖ జ్యేష్ఠ మందు పంచగ్రహ కూటమి, షష్టి గ్రహకూటమున్నది. దీని వల్ల జననష్టం, తూర్పు, దక్షిణ రాష్ట్రాలలో ప్రకృతి భీభత్సాలు, ఉత్తర వాయువ్య ప్రాంతాలలో భూకంప మూలక నష్టాలు ఉంటాయి. పాంచాన యోగం వల్ల మన దేశానికి ఇతర దేశాల నుండి రాబడి పెరుగును. ఆషాఢమాసంలో కాలసర్పయోగం వల్ల ఉత్తరరాష్ట్రాలలో సంపద జననష్టం ఉంటుంది. రెండు లగ్నాలందు బుధునికి మంచి స్థితి వల్ల వాణిజ్య మూలక లాభాలు బాగుంటాయి. ఉత్పత్తి పెరిగి ధరలు పెరుగుతాయి.

## మౌఢ్యమి

6.7.2002 నుండి 2.8.2002 వరకు గురుమౌఢ్యమి. 26.10.2002 నుండి 5.11.2002 వరకు శుక్రమౌఢ్యమి జరుగును.

## గ్రహణాలు

10.6.2002 సోమవారం సూర్యోదయానికి ముందు సూర్యగ్రహణమున్నది. అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాలలో తప్ప మనకు కనిపించదు. ఈ సంవత్సరంలో మనకు కనిపించే గ్రహణాలు లేవు.

## పుష్కరాలు

5.7.2002 శుక్రవారం యమునా నది పుష్కరాలు ప్రారంభం.

## ఆర్ద్రకార్తె

ఆర్ద్రకార్తె 22.6.2002 శనివారం నాడు సాయంకాలం ప్రవేశించును. దీని వల్ల ఆంధ్రరాష్ట్రంలో ఈ సంవత్సరం వర్షాలు పుష్కలంగా వుంటాయి .


## మకరసంక్రాంతి

14.1.2003 మంగళవారం రాత్రికి మకర సంక్రమణ ప్రవేశం. అందువల్ల 15వ తేది ఉదయం నుండి

కొరవ 12వ పేజీలో


# ఉగాది శుభాకాంక్షలు

శాసనసభ్యురాలిగా, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలిగా,
జన సమస్యా పరిష్కారంలో అలుపెరుగని శ్రమజీవి
**శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు**



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి
మాజీ ముఖ్యమంత్రి
పార్లమెంటు సభ్యులు



న్యూఢిల్లీలో ఇందిరాగాంధీ ప్రియదర్శిని అవార్డు స్వీకరించి
నెల్లూరు జిల్లాలో తొలిసారిగా అడుగుపెట్టిన శుభసందర్భంలో



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి
శాసనసభ్యురాలు
వెంకటగిరి

మాకు అత్యంత ఆప్తులు, మాజీ ముఖ్యమంత్రి, పార్లమెంటు సభ్యులు

**శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి**
**శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారికి**
మా హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు

**తుంగా దయాకర్ రెడ్డి**
**తుంగా ఇందూధర్ రెడ్డి**
**తుంగా గిరిధర్ రెడ్డి :: నెల్లూరు**

